ప్రజాశక్తి
శనివారం 16 ఆగష్టు 2025   8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



ఒంగోలులో జాతీయ జెండాను ఆవిష్కరించి.. అనంతరం మాట్లాడుతున్న మంత్రి స్వామి

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

ఒంగోలులో స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి స్వామి

5వ పేజీ



బాపట్లలో జాతీయ జెండాను ఆవిష్కరించి.. అనంతరం మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

పేదరికాన్ని నిర్మూలించడమే ధ్యేయం

బాపట్లలో స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి గొట్టిపాటి

4వ పేజీ

రాజ్యాంగంపై అందరికీ అవగాహన అవసరం

సదస్సులో వక్తలు

8వ పేజీ

బాలిక కిడ్నాప్

రెండు గంటల్లోనే కేసును ఛేదించిన పోలీసులు

మెయిన్ 1వ పేజీ





ఉత్తమ సిఐగా సుబ్బారావు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు ఇటీవల కాలంలో కీలక కేసులను ఛేదించడంలో సఫలీకృతులయ్యారు. తన పరిధిలో నేరాల అదుపులోనూ, ప్రమాదాల నివారణలోనూ ప్రత్యేక శ్రద్ధ చూపించారు. అధికారుల నుంచి మన్ననలు కూడా పొందారు. ఈ నేపథ్యంలో 79వ స్వాతంత్ర్య వేడుకల్లో అవార్డుకు ఆయనను ఎంపిక చేశారు. శుక్రవారం ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఎస్పి ఎఆర్ దామోదర్ ద్వారా సిఐ సుబ్బారావు ప్రశంసాపత్రం అందుకున్నారు.



ఎస్పి నుంచి అవార్డు అందుకున్న సిఐ సుబ్బారావు



మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న ఎంపిడిఒ

ఎంపిడిఒ వెంకటరామిరెడ్డికి అవార్డు

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల ఎంపిడిఒ సూరా వెంకటరామిరెడ్డి ఉత్తమ అవార్డు అందుకున్నారు. శుక్రవారం ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయం, పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కార పత్రం, అవార్డును అందుకున్నారు. ఆయనను పలువురు అభినందించారు.



ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఎస్ఐ మహేష్

ఎస్ఐ మహేష్‌కు పురస్కారం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల ఎస్ఐ మహేష్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా శుక్రవారం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతుల మీదుగా ఒంగోలులో పోలీస్ పెరెడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శించిన నేపథ్యంలో ఆయనకు ఈ పురస్కారం దక్కింది. ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న ఎస్ఐ మహేష్‌కు పలువురు అభినందనలు తెలిపారు.



అవార్డు అందుకుంటున్న కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు

కానిస్టేబుల్‌కు ఉత్తమ ప్రశంసాపత్రం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న పిడతల వెంకటేశ్వర్లు విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరచడంతో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు సందర్భంగా శుక్రవారం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ వెంకటేశ్వర్లును పోలీస్ సిబ్బంది అభినందించారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం:300/2025

ఇన్

ఓ.యస్.నెం:132/2019

మరియు

ఓ.యస్.నెం:132/2019

బత్తిని రమాదేవి .. పిటిషనర్ /వాది

వర్సస్

రేగలగడ్డ ఆవులయ్య చనిపోతే
ఆయన వారసులు 2 టు 4 రెస్పాండెంట్లు
... .రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,

R3) రెస్పాండెంట్ /ప్రతివాది చిరునామా
రేగలగడ్డ తిరుపతి తండ్రి ఆవులయ్య,
ఆర్మీ ఉద్యోగం, హిందూ, వయస్సు 34
సంవత్సరాలు, సోమిదేవిపల్లి గ్రామం,
రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావా/పిటిషన్‌లోని ప్రతివాదులు/రెస్పాండెంట్స్ పైపరిహారం రాగోరి మీపైదావా/ పిటిషన్ దాఖలు చేసినందున, సదరుదావా/ పిటిషన్‌లో నీవు పైకోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 22-08-2025వ తేదీన యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10-30 గం,లకు నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని నీవు పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీపరోక్షమందు దావా/పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
వాయిదా తేదీ : 22-08-2025 ఇట్లు

శ్రీ డి.సిద్దయ్య,
అడ్వకేట్, గిద్దలూరు,
ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
సెల్ నెం. 8897214930

CPC u/or 21, Rule 54 (A) Notice

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P No : 28/2025

in

O.S.No : 8/2023

Between:-
కొల్లా నరేంద్ర కుమార్ ....DHR
V/s
మువ్వల సుబ్రహ్మణ్యం ....JDR

To
మువ్వల సుబ్రహ్మణ్యం
S/o ఆంజనేయులు
D.NO :-12-31, పర్చూరు గ్రామం
PARCHUR DMC

పై నెంబరు అమలు దావాలోని J.D.R అయిన మీకు CPCu/or21,Rule54(A) నోటిసులు ఎన్నిసార్లు పంపినను జారీ కానందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పైనెంబరు అమలు దావా మీహాజరు నిమిత్తంది:25-08-2025నకు వాయిదా అయిఉన్నది. కావున పైన ఉదాహరించిన మీరు పై కోర్టు నందు ది:25-08-2025న ఉదయం గం 10-30 ని.లకు హాజరు అయి మీ వాదనను దాఖలు చేసుకొనని ఎడల మీపరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

వాయిదా : 25-08-2025

ఇట్లు
M. రామనాథం బాబు
DHR తరుపు న్యాయవాది
పర్చూరు
Cell : 6301403242

మహారాజశ్రీ
మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 783/2025

ఇన్

ఓ.ఎస్. 273/2025

సాధం ఏడుకొండలు ...... పిటీషనర్/వాది

వర్సెస్

బత్తుల చిన్న గంగయ్య ..... రెస్పాండెంట్/ప్రతివాది

టు,
బత్తుల చిన్న గంగయ్య,
తండ్రి: రాజయ్య,
నివాసం: పందిళ్లపల్లి గ్రామం,
యర్రగొండపాలెం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దవాను బాకీ రాబట్టు నిమిత్తం మరియు ఐ.ఎ. 783/2025 ఆస్థి జప్తు నిమిత్తం పై కోర్టులో పిటీషనర్ దాఖలు చేయగా, కోర్టు వారు నీకు నోటీసులు జారీ చేయగా ముట్టని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు జారీచేసినారు. కావున తేదీ: 25-08-2025 ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 25-08-2025

ఇ.శారద, అడ్వకేట్
మార్కాపురం-523316

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 191/2025

ఇన్

ఓ.ఎస్. 41/2024

1) వెన్నా వెంకటరెడ్డి మరియు 10 మంది ఇతరులు
..... ప్రపోజ్డ్ పిటీషనర్లు

వర్సెస్

1) గాధంశెట్టి శేషగిరిరావు మరియు
ఇతరులు.......... రెస్పాండెంట్లు

టు,
ఆర్-2) వెలుగూరి వెంకట సత్యవరప్రసాద్
తండ్రి: కోదండరామయ్య,
నివాసం: బడిచెర్ల గ్రామం (భూపతిపల్లి)
మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

పైనెంబరు పిటీషను ఐ.ఎ. 191/2025 పిటీషనర్లు పై నెంబరు దావాలో, వారిని ప్రతివాదులుగా చేర్చుటకు దాఖలు చేయగా నీకు నోటీసులు ముట్టని కారణంగా పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు జారీ చేసినారు. కావున తేదీ: 01-09-2025 ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 01-09-2025

ఇ.శారద, అడ్వకేట్,
మార్కాపురం-523316.

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో

ఓ.యస్.నెం.1081/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బజారు బ్రాంచ్,
పట్నం బజార్,గుంటూరు తరపున బ్రాంచ్ మేనేజర్
...వాది

మరియు

భీమిశెట్టి నరేష్‌బాబు .... ప్రతివాది

టు,
భీమిశెట్టి నరేష్ బాబు, తండ్రి.రామ మోహనరావు,
జూనియర్ అసిస్టెంట్,Z.P.H.S,నివాసం డోర్
నెం.5-2541, 7వలైను వెంకటేశ్వర
నగర్,యన్.జి.ఓ.కాలనీ, ఒంగోలు,
ప్రకాశం జిల్లా -523001

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈపేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని ది:15-09-2025కి వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉ.గం.10-30ని.లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారాగానీ హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీకోర్టువారిచే చట్టప్రకారం తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //

వాయిదా తేది:15-09-2025

ఆత్మకూరి ప్రదీప్‌కుమార్,
వాది తరపు అడ్వకేట్,
సంపత్ నగర్, గుంటూరు.

మహారాజశ్రీ
మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 781/2025

ఇన్

ఓ.ఎస్. 272/2025

గంగసాని హనుమాయమ్మ.......... పిటీషనర్/వాది

వర్సెస్

బత్తుల చిన్న గంగయ్య....... రెస్పాండెంట్/ప్రతివాది

టు,
బత్తుల చిన్న గంగయ్య,
తండ్రి: రాజయ్య,
నివాసం: పందిళ్లపల్లి గ్రామం,
యర్రగొండపాలెం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దవాను బాకీ రాబట్టు నిమిత్తం మరియు ఐ.ఎ. 781/2025 ఆస్థి జప్తు నిమిత్తం పై కోర్టులో పిటీషనర్ దాఖలు చేయగా, కోర్టు వారు నీకు నోటీసులు జారీ చేయగా ముట్టని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు జారీ చేసినారు. కావున తేదీ: 25-08-2025 ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 25-08-2025

ఇ.శారద, అడ్వకేట్
మార్కాపురం-523316

నోటీసు

మహారాజశ్రీ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఒంగోలు

EP No : 306/2023

IN

OS No : 219/2020

రేగుల బ్రహ్మేంద్రకుమార్ ....డి.హెచ్.ఆర్

మరియు

అల్లం @ చలి చీమ సువర్ణలత .....JDR

To
అల్లం @ చలి చీమ సువర్ణలత
D/o సుబ్బారావు, W/o చలి చీమ రాంబాబు
R/o తెల్లబాడు గ్రామం, మద్దిపాడు మండలం,
ప్రకాశం జిల్లా.

పైనెంబర్ గల EP పిటిషన్ లో (DHR) డిక్రి హోల్డర్ వేలం నిమిత్తం దరఖాస్తు దాఖలు చేసినందున పైకోర్టు వారు మీకుఎన్నిసార్లు నోటిసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు.వేలం షరతులు నిర్ణయించుట ఏర్పరిచినారు కావున పైకోర్టు వారి ఎదుట తేదీ 02-09-2025న ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెయను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడుననితెలియ జేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
బండారు లక్ష్మీనారాయణ
అడ్వకేట్, ఒంగోలు

నోటీసు

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

OS No : 66/2025

Between
జాహ్నవి ఎడ్యుకేషనల్ సొసైటీ రిజిస్టర్
నెం.341/2016 రిప్రజెంటెడ్ బై వైస్ ప్రెసిడెంట్
మాలాది శ్రీనివాసరావు ....వాది

మరియు

వీనస్ ఎడ్యుకేషనల్ సోసైటీ రిజిస్టర్ నెం
409/1997 రిప్రజెంటెడ్ బై సెక్రెటరీ మరియు
కరస్పాండెంట్ రావి వెంకటేశ్వర్లు మరియు
దాసరి చిత్ర ....ప్రతివాదులు

To
D2) దాసరి చిత్ర
W/o పుచ్చకాయల జనార్ధన్,
డోర్ నెంబర్ 03- 05- 599,
లాయరుపేట, ఒంగోలు

పై నెంబర్ గల దావాలో వాది మీపై దావా దాఖలు చేసి ఉన్నారు.పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటిసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచుండుట చేత కోర్టు వారు మీ నోటీస్ నిమిత్తం తేది 03-09-2025న ఉదయం 10:30కి మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గలఆక్షేపణలు తెలుపుకొనవలెయను అట్లు కానీ ఎడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది

ఇట్లు
బండారు లక్ష్మీనారాయణరావు
అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ
మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 272/2025

గంగసాని హనుమాయమ్మ ...... వాది

వర్సెస్

బత్తుల చిన్న గంగయ్య .... ప్రతివాది

టు,
బత్తుల చిన్న గంగయ్య, తండ్రి: రాజయ్య
నివాసం: పందివానిపల్లె గ్రామం,
యర్రగొండపాలెం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాను, వాది నీపై బాకీ రాబట్టు నిమిత్తం పై కోర్టులో దావా వేయగా కోర్టు వారు సమన్లు జారీ చేయగా, నీకు సమన్లు ముట్టని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున తేదీ: 25-08-2025 ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 25-08-2025

ఇ.శారద, అడ్వకేట్,
మార్కాపురం-523316

మహారాజశ్రీ
మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 273/2025

సాధం ఏడుకొండలు ...... వాది

వర్సెస్

బత్తుల చిన్న గంగయ్య ..... ప్రతివాది

టు,
బత్తుల చిన్న గంగయ్య, తండ్రి: రాజయ్య
నివాసం: పందివానిపల్లె గ్రామం,
యర్రగొండపాలెం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాను, వాది నీపై బాకీ రాబట్టు నిమిత్తం పై కోర్టులో దావా వేయగా కోర్టు వారు సమన్లు జారీ చేయగా, నీకు సమన్లు ముట్టని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున తేదీ: 25-08-2025 ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 25-08-2025

ఇ.శారద, అడ్వకేట్,
మార్కాపురం-523316

ప్రకటన

మహరాజశ్రీ ఒంగోలు, ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్డివారి కోర్టులో

GWOP NO : 17/2025

మైనర్లు, అయిన 1. మొలకలపల్లి పృధ్వి కృష్ణ,
వయస్సు 17 సం. తండ్రి లేటు శేషగిరిరావు,
2. మొలకలపల్లి సత్యసాయి యశ్విత వయస్సు
15 సం. తండ్రి శేషగిరిరావు

Between
మొలకలపల్లి శ్రావణి ....పిటీషనరు

వర్సెస్

చేబ్రోలు ఆనేష్‌బాబు .... రెస్పాండెంట్స్

ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా కోరిశపాడు మండలం, పమిడిపాడు గ్రామనివాసి లేటు మొలకలపల్లి శేషగిరిరావు బార్య అయిన మొలకలపల్లిశ్రావణి వారి కుమారుడు, కుమార్తె, మైనర్లు పేరుతో ఉన్న షెడ్యూలు దాఖల ఆస్తిని ప్రతివాదికి అమ్ముటకు వ్యక్రయ ఖరారు అగ్రిమెంట్ ఏర్పరుచుకుని జిల్లా కోర్టు వారి పర్మిషన్ కోసం మైనర్ల యొక్క గార్డియన్ పైదావాను పై కోర్టులో వేసి యున్నారు పై పిటిషన్ తేదీ 01-09-2025 న వాయిదా అయియున్నది సదరు విషయమై ఎవరికైనను ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల పై వాయిదా రోజు న ఉదయం గం 10:30 లకు పై కోర్ట్ వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయవలెను లేని యెడల పై కేసు విచారించి తీర్మానంచేయబడును

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, అమ్మనబ్రోలు, సబ్ రిజిస్టర్, పమిడిపాడు గ్రామం పమిడిపాడు పంచాయతీలోని సర్వేనెంబర్293 య. 28- 30సెంటర్లో నాకు హక్కు గల య.1- 00 సెంట్ల భూమికి హద్దులు.

తూర్పు : మొలకలపల్లి రాధాకృష్ణ గారి భూమి
దక్షిణం : రోడ్డు,
పడమర : మామిళ్ళపల్లి రామచంద్రయ్య గారి భూమి,
ఉత్తరం : కుక్కపల్లి పిచ్చయ్య వగైరాల భూమి

ఇట్లు
కనపర్తి నాగేశ్వరరావు
అడ్వకేట్, ఒంగోలు
సెల్ : **9703102929**



మెమొంటో అందుకుంటున్న సర్పంచి శిల్పాసౌందర్య

ఢిల్లీ వేడుకల్లో సర్పంచి శిల్పా సౌందర్య

ప్రజాశక్తి -మద్దిపాడు

ఢిల్లీలోని ఎర్రకోటలో నిర్వహించిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఏడుగుండ్లపాడు గ్రామ సర్పంచి దాసరి శిల్ప సౌందర్య తమ కుటుంబ సభ్యులతో సహ హాజరయ్యారు. స్వాతంత్ర వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పదిమంది సర్పంచులను ఆహ్వానించారు. అందులో ప్రకాశం జిల్లా నుంచి ఏడుగుండ్లపాడు గ్రామ సర్పంచి దాసరి శిల్పా సౌందర్య ఒకరు. ఢిల్లీ వేడుకల్లో పాల్గొనడం పట్ల సర్పంచి శిల్పా సౌందర్య ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి అనుభూతి తన జీవితంలో ఎప్పుడు మర్చిపోను అని తెలిపారు. అనంతరం సర్పంచి శిల్పా సౌందర్యను ప్రతినిధులు జ్ఞాపికతో సత్కరించారు.



స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

'స్త్రీశక్తి'ని సద్వినియోగం చేసుకోవాలి : ఉగ్ర

ప్రజాశక్తి -కనిగిరి

చెప్పింది చేసే సిఎం నారా చంద్రబాబు నాయుడు అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరి ఆర్టీసీ డిపోలో స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం బస్సులో ప్రయాణిస్తూ మహిళలకు ఉచిత ప్రయాణ టికెట్లను అందజేసి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను నెరవేర్చేందుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ఇలా అన్ని పథకాలు అమలు చేస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకుని ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని సంపాదించు కుంటున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సయానా బేగం, ఆర్టీసీ సిబ్బంది, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గృహ ప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజాశక్తి - వెలిగండ్ల

డిసిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి కంకణంపాడు రోడ్డులోని తన ఫామ్ హౌస్‌లో అతిథి గృహాన్ని నిర్మించారు. అతిథిగృహ ప్రవేశ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం శ్యామల కాశిరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, డిసిఎంఎస్ మాజీ అధ్యక్షుడు బీరం వెంకటేశ్వరరెడ్డి, టిడిపి నాయకులు చిలకల కష్టారెడ్డి,రావి శ్రీనివాసులు, కర్నాటి భాస్కర్ రెడ్డి,మీనిగా కాశయ్య, మొటాటి వెంకట సుబ్బారెడ్డి, కొండు భాస్కర్ రెడ్డి,చిలకల వెంకటేశ్వర రెడ్డి, గజ్జల లక్ష్మణ్ రెడ్డి,బొబ్బ రమణారెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి,ఏరువ చెంచి రెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా యారవ రమాదేవి శ్రీనివాసులు, వైస్ చైర్మన్‌గా పాలపర్తి వెంకటేశ్వర్లు, పాలకవర్గ సభ్యులుగా బండారు వెంకట రమణయ్య, జయంపు సాలమ్మ ,గాయం శివలక్ష్మి, కూడాలి రోశయ్య, మడాల కొండలరావు, మారం రెడ్డి సుబ్బారెడ్డి, పల్లె పోగు చిన్ని, షేక్ వాజీదా, ఉల్లిపాయల సుభాషిని, వడ్డంపుడి మాధవరావు, షేక్ పాతిమా, తిప్పులూరి మనిషా, బొగ్గరపు శ్రీనివాసరావు శుక్రవారం ఎంఎంసి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉండాలని సూచించారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ షేక్ జైను లాబ్దిన్, ఎఎంసి సెక్రెటరీ రవిచంద్ర, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, యూత్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, కన్వీనర్ పిచ్చుల శ్రీనివాసరెడ్డి, కనిగిరి పిఎసిఎస్ చైర్మన్ అద్దంకి రంగబాబు, టిడిపి నాయకులు ముచ్చుమారి చెంచిరెడ్డి, బాలు ఓబుల్ రెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, నుదురుపాటి సుబ్బయ్య, మాలపాటి ఓబుల్ రెడ్డి, తమ్మినేని వెంకట్ రెడ్డి, సిహెచ్ నాగార్జున యాదవ్, పచ్చవ వెంకటేశ్వర్లు, అచ్చాల రవి,సురేంద్ర, పాల్గొన్నారు.



నూతన చైర్మన్ యారవ రమాదేవిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

ఎరువుల కొరత లేకుండా చూడాలి : లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. తన నివాసంలో శుక్రవారం వ్యవసాయ అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తనాల కొరత లేకుండా సకాలంలో రైతులకు అవసరమైన విత్తనాలు అందేలా చూడాలన్నారు. గ్రామాలలో వ్యవసాయ అధికారులు పర్యటించి రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించాలన్నారు. ఈ పంటలు సాగు చేస్తే లాభసాటిగా ఉంటాయనే విషయాన్ని రైతులకు తెలియజేయాలన్నారు.రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎన్ఎస్‌పి డిఇ పూర్ణచంద్రరావు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న గొట్టిపాటి లక్ష్మి

వ్యవసాయ మార్కెట్ కమిటీ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-సింగరాయకొండ

కొండపి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రధాన కార్యాలయంలో చైర్మన్‌గా కర్ణ తిరుపతమ్మ, వైస్ చైర్మన్‌గా మార్తూరి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులుగా జగన్నాథం శ్రావణి, మల్లవరపు శ్రీదేవి,బుద్దల ఏసుదాసు, గొల్లపోతు నాగరాజు, షేక్.హబీబా, ఉన్నం బసవయ్య, సరెడ్డి సాయమ్మ, తోకల భారతి, ఆదిలక్ష్మి, కనపర్తి ఆదిలక్ష్మి, కుంచాల శ్రీను, చగంరెడ్డి వెంకటేశ్వర్లు, కొత్తూరి శ్రీరంగనాయకులు, మండవ మల్లికార్జునరావు బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల శనివారం ప్రమాణ స్వీకారం, అభినందన సభ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కర్ణ కోటిరెడ్డి కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించినందుకు మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామికి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న చైర్మన్ కర్ణ తిరుపతమ్మ

కొల్లూరి సత్యనారాయణకు సతీవియోగం

ప్రజాశక్తి-సింగరాయకొండ

శింగరాయకొండలోని శ్రీ షిరిడి సాయిబాబా ధర్మకర్తల మండలి చైర్మన్ కొల్లూరి సత్యనారాయణకు సతీవియోగం కలిగింది. ఆయన సతీమణి భాగ్యలక్ష్మి శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, వైసిపి రాష్ట్ర వైద్య విభాగం మాజీ అధ్యక్షులడు, రాష్ట్ర నాయకులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి భాగ్యలక్ష్మి మతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొల్లూరి సత్యనారాయణ ఓదార్చారు. భాగ్యలక్ష్మి మృతి గురించి తెలుసుకున్న పలువురు ఆమె మృతదేహాన్ని నివాళులర్పించారు. సాయంత్రం భారీ ఊరేగింపుతో అంత్యక్రియలు నిర్వహించారు.



నివాళులర్పిస్తున్న డాక్టర్ వెంకయ్య, డాక్టర్ అశోక్ కుమార్‌రెడ్డి



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న బూచేపల్లి, దద్దాల

వివాహ వేడుకల్లో బూచేపల్లి

ప్రజాశక్తి- సిఎస్‌పురం రూరల్

నారాయణస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్, కోవిలంపాడు గ్రామ వైసిపి నాయకుడు దుగ్గిరెడ్డి జయరెడ్డి, శివలక్ష్మి దంపతులు కుమారుడు నితిన్ రెడ్డి, అఖిల రెడ్డి ల వివాహ వేడుకలు గురువారం రాత్రి నిర్వహించారు. ఈ వేడుకల్లో వైసిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, వైసిపి కనిగిరి నియోజక ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్, కెబిఆర్ కళాశాల సెక్రటరీ కదిరి పార్థసారథి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు పాలుగుళ్ళ మల్లికార్జున రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, మిత్‌కేల గురవయ్య, భువనగిరి వెంకటయ్య, పులి రామచంద్రారెడ్డి, అంబాల శేఖర్ రెడ్డి, దుద్దుకూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న పోతినేని శ్రీనివారావు

పిఎస్ఆర్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్) తన పుట్టినరోజు వేడుకలను అభిమానుల మధ్య శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి పిఎస్ఆర్‌కు తినిపించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఒంగోలులోని సూర్య శ్రీ దివ్యాంగుల ట్రస్టులో అన్నదానం ఏర్పాటు చేశారు. పలుసేవా కార్యక్రమాలను నిర్వహించారు.ఎమ్మెల్యే బిఎన్. విజయ్ కుమార్ పిఎస్ఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తొలుత గ్రామంలోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. పిఎస్ఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు, సర్పంచి కాకి శైలజ, నాయకులు ఘట్టినేని అయ్యన్న,కావూరి విజయ్ రాజు, గడ్డం రవి, రామకృష్ణ, వెంకటేశ్వర్లు ఉన్నారు.

వివాహ వేడుకల్లో దద్దాల

ప్రజాశక్తి- పిసిపల్లి

మండలంలోని మురిగిమ్మి గ్రామ పంచాయతీ సర్పంచి నలగంగల సుబ్బరత్నమ్మ కుమారుడు వెంకట్రావు వివాహ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యర్రంరెడ్డి మోహన్ రెడ్డి,సుదర్శన్ ,మేకల మాల్యాద్రి,ఎం.శ్రీను పాల్గొన్నారు.

విఆర్ఎ కృపావరం మృతి

ప్రజాశక్తి- మద్దిపాడు

మండల పరిధిలోని రాచవారిపాలెం గ్రామ వీఆర్‌ఏగా విధులు నిర్వహిస్తున్న జె.కృపావరం శుక్రవారం మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని తహశీల్దారు ఆదిలక్ష్మి సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.25 వేల నగదు కుటుంబ సభ్యులకు అందజేశారు. నివాళు లర్పించిన వారిలో వీఆర్‌ఏల ఐక్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదవ రాజు, వీఆర్‌ఏలు కావూరి రాగోలు, కోట హనుమంతరావు, మంద్రు చెంచరావు, కావూరి కోటయ్య, దాట్ల శ్రీను, అనీల్ ఉన్నారు.

అలరించిన ప్రభుత్వ శాఖల ప్రగతి శకటాలు

విద్యుత్ శాఖ శకటానికి మొదటి బహుమతి



మొదటి బహుమతి పొందిన విద్యుత్ శాఖ శకటం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు సాధించిన ప్రగతిని ప్రదర్శించిన శకటాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. మొదటి బహుమతి విద్యుత్ శాఖ, రెండవ బహుమతి వ్యవసాయ, ఉద్యానవన శాఖ, మూడవ బహుమతి మత్స్య, పశుసంవర్ధక శాఖలు కైవసం చేసుకున్నాయి. ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ విపత్తు స్పందన, అగ్నిమాపక సేవలు, విద్యుత్, జిల్లా పరిశ్రమలు, పంచాయతీ, పురపరిపాలన, పట్టణ అభివృద్ధి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా వైద్య, ఆరోగ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి, పౌర సరఫరాలు, విద్యా, మత్స్య, పశు సంవర్ధక, జిల్లా గృహ నిర్మాణ సంస్థ శకటాలు ప్రదర్శనలో నిలిచాయి. వివిధ శాఖలు వారి ఉత్పత్తులను ప్రదర్శిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి. స్టాల్స్ ప్రదర్శనలో మొదటి బహుమతి వ్యవసాయ శాఖ, రెండవ బహుమతి మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, మూడో బహుమతి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థలు కైవసం చేసుకున్నాయి. చీరాలకు చెందిన మహిత తన మైక్రో ఆర్ట్ ప్రతిభతో 65 పెన్సిళ్లపై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను, 86 పెన్సిళ్లపై నెల్సన్ మండేలా జీవిత చరిత్రను, 800 పెన్సిళ్లపై శ్రీమద్ భగవద్గీతలోని 700 శ్లోకాలు, 73 పెన్సిళ్లపై మహాత్మా గాంధీ జీవిత చరిత్ర, 25 పెన్సిళ్లపై డొక్కా సీతమ్మ జీవిత చరిత్రను లిఖించారు. ఈ ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

మంత్రి చేతుల మీదుగా రుణాల పంపిణీ

ఈ సందర్భంగా 360 మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు ఉన్నతి పథకం ద్వారా రూ.3.60 కోట్ల రుణం సహాయ కింద, 28 మంది లబ్ధిదారులకు పీఎంఈజీపీ ద్వారా రుణం కింద రూ.49.75 లక్షలు, 340 మంది ఎస్‌హెచ్‌జి వ్యాపారులకు వివిధ బ్యాంకుల ద్వారా సూక్ష్మ చిన్న, మధ్య తరహా రుణం కింద రూ.6.70 కోట్లు, 25140 మంది ఎస్‌హెచ్‌జి సభ్యులకు బ్యాంక్ లింక్ ద్వారా రుణం కింద రూ.140.90 కోట్లు, పీఎం ఎఫ్ఎంఈ పథకం కింద 19 మంది లబ్ధిదారులకు రూ.52.86 లక్షలు, 6,570 మంది ఎస్‌హెచ్‌జి సభ్యులకు స్త్రీనిధి రుణం కింద రూ.52 కోట్ల విలువైన చెక్కులను, వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా 5 లాప్ టాప్‌లు, వినికిడి మిషన్లను, జాతీయ కోడిగుడ్డు సమన్వయ కమిటీ ద్వారా 8 మంది ఎస్‌హెచ్‌జి మహిళలకు జీవనాధారం కింద కేవలం కోడి గుడ్డుతో తయారుచేసే పదార్థాలు అమ్మే బండ్లను మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల, చీరాల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు, ఎం మాలకొండయ్య, ఎస్పీ తుషార్ డూడి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ జిల్లా సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


రెండవ బహుమతి పొందిన వ్యవసాయ, ఉద్యానవన శాఖ


3వ బహుమతి పొందిన మత్స్య, పశుసంవర్ధక శకటాలు

పేదరికాన్ని నిర్మూలించడమే ధ్యేయం

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్వాతంత్ర్య ఫలాలను అట్టడుగు నిరుపేదలకు అందించడం, తద్వారా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే ప్రభుత్వ ధ్యేయమని ఏపీ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగాయి. వేడుకలకు మంత్రి గొట్టిపాటి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. పోలీసుల నుంచి గౌరవ వందన స్వీకరించారు. పోలీసుల కవాతు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. జిల్లా అభివృద్ధిని చాటుతూ ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శన ప్రజలను ఎంతగానో ఆకర్షించాయి. తదుపరి స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను మంత్రి సత్కరించారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత, బాపట్ల, చీరాల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, ఎం మాల కొండయ్య, ఏపీ చేనేత కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సజ్జల హేమలత, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోతుల దంపతుల ప్రోటోకాల్ గొడవ

అధికారులకు షాకిస్తున్న వైనం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసిపి ద్వారా పొందిన తన శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేసిన పోతుల సునీత జిల్లా కేంద్రంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు తన భర్తతో సహ హాజరై ప్రోటోకాల్ అధికారులకు షాకిస్తున్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీత రాజీనామా చేసినప్పటికి మండలి ఛైర్మన్ ఇంకా తన ఆమోదం తెలపలేదు. అందువలన సాంకేతికంగా సునీత ఎమ్మెల్సీనే, కాని తనకు తానుగా రాజీనామా చేసినందున నైతికంగా ఎమ్మెల్సీ పదవిని వదులుకున్నట్లు గానే భావించాలి. రాజీనామా చేసిన అనంతరం జిల్లాలో జరిగిన ఎలాంటి కార్యక్రమాల్లోను ఆమె పాల్గొనడం లేదు. అయితే అప్పుడప్పుడు జిల్లా కేంద్రం ఒంగోలులో కలెక్టర్ పాల్గొనే ప్రభుత్వ కార్యక్రమాల్లో తన భర్తతో కలసి ప్రత్యక్షం అవుతున్నారు. బాపట్లలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో జరిగిన శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కూడా పోతుల దంపతులు పాల్గొన్నారు. శకటాల ప్రదర్శన సమయంలో సునీత వెనుక వరుసలో సురేష్ ఆశీనులయ్యారు. పోతుల సునీత ఎమ్మెల్సీ కనుక వేదికపైకి ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించారు. అయితే ఆమెతో పాటు ఆమె భర్త పోతుల సురేష్ కూడా వేదికపైకి వచ్చి ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి కూర్చున్నారు. ఈ వ్యవహారం అధికారులకు ఇబ్బందికరంగా మారింది. ఆ తరువాత ప్రధాన వేదిక పైన కొంత సమయం మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే నరేంద్రవర్మ, కలెక్టర్‌లతో వేదిక పంచుకున్న సునీత వారితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు చూసేందు కోసం ఎదురుగా ఉన్న సోఫాల్లో కూర్చునేందుకు వచ్చారు. అప్పటి వరకు సదరు సోఫాలో ఉన్న సురేష్ లేచి పక్కకు వచ్చి కూర్చోవాల్సి వచ్చింది. మరి ఎమైందో తెలియదు కానిసీరియస్‌గా సురేష్ వద్దకు వచ్చిన పోతుల సునీత తనతో కలసి అక్కడి నుంచి బయటకు వెళ్ళిపోయారు. చీరాల కేంద్రంగా పోతుల దంపతులు రాజకీయం నడిపిన సమయంలో కూడా అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లోను ఎలాంటి పదవి లేని పోతుల సురేష్ పాల్గొనడం అదంతా వివాదం కావడం జరుగుతూ వచ్చేది. సునీత వైసిపికి చెందిన ఎమ్మెల్సీగా ఉండి రాజీనామా చేయడం జరిగింది. అంతకు ముందు పలు సందర్భాల్లో చంద్రబాబు, లోకేష్‌లను పరుష పదజాలంతో దూషించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపధ్యంలో సునీత తన భర్తతో కలసి ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడంతో అధికారులు ఇబ్బందులు పడుతున్నారు.


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పోతుల దంపతులు


అద్దంకిలో జూట్ బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

జూట్ బ్యాగులు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్టిసి డిపో మేనేజర్ బెల్లం రామ్మోహనరావు సౌజన్యంతో బస్టాండు ఆవరణలో 500 జూట్ సంచులను పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు ఆధ్వర్యంలో ప్రయాణికు లకు పంపిణీ చేశారు. కమిషనర్ రెడ్డి రవీంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జూటు, కాటన్ సంచుల్ని ఉపయోగించాలని కోరారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను వాడటం, అమ్మటం నిషేధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పిఎస్ రావు, కారుసాల శ్రీను, ముప్పవరపు శంకర్, అబ్బూరి సుజాత, తోకల శీను, సుధాకర్ పాల్గొన్నారు.


పాఠశాలకు కుర్చీలు బహుకరించిన దాతలు

పాఠశాలకు కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని నూజిళ్లపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు పిఎంసిఎస్ అధ్యక్షులు మద్దినేని కోటేశ్వరరావు రూ.15 వేల విలువైన 20 కుర్చీలు బహుకరించారు. పాఠశాల అభివృద్ధిలో తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దాత పచ్చిపులుసు నాగేశ్వరరావు రూ.5 వేల వ్యయంతో విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న మద్దినేని కోటేశ్వరరావు, పచ్చిపులుసు నాగేశ్వరావును హెచ్ఎం జె వీరాంజనేయులు, ఉపాధ్యా యులు కేమా వీరాంజనేయులు, వెల్లుల ఏడుకొండలు, బత్తుల లావణ్య కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ మద్దినేని శోభ గురుమూర్తి, సర్పంచ్ పెంట్యాల అరుణ, వేణు, పంచాయతీ సెక్రెటరీ సందీప్, మద్దినేని వెంకటేశ్వర్లు, పెండ్యాల అచ్చారావు, కొల్లి రామచంద్రరావు, గంగ సుబ్బారావు, మద్దినేని సురేష్, లింగిసెట్టి శివయ్య, కొల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


ప్రజాశక్తి సంచిక ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

పత్రికా రంగంలో ప్రజాశక్తి ప్రత్యేకం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - చీరాల

ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడంలో ప్రజాశక్తి అక్షరయజ్ఞం చేస్తుందని, పత్రికా రంగంలో ప్రజాశక్తి ప్రత్యేకమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ప్రశంసించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హాజరైన ఆయన చైర్మన్ మించాల సాంబశివరావుతో కలిసి జెండా ఆవిష్కరణ అనంతరం ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. పత్రికను అధికారులు, కౌన్సిలర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశక్తి ప్రత్యేకతను ప్రశంసించారు. విభిన్న కథనాలతో ప్రజాహితం కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజాశక్తి యాజమాన్యం, సిబ్బందికి 45వ వార్షికోత్సవం, 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ అబ్దుల్ రషీద్, వైస్ చైర్మన్ సుబ్బయ్య, కౌన్సిలర్లు సూరగాని లక్ష్మీ, స్వాతి, లలిత, జగదీష్ పాల్గొన్నారు.


ప్రజాశక్తి సంచిక ఆవిష్కరిస్తున్న నరేంద్ర వర్మ


బాపట్ల : ప్రజాశక్తి వార్షికోత్సవ ప్రత్యేక సంచికను శాసన సభ్యులు వేగేశ నరేంద్ర వర్మ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి జిల్లా కన్వీనర్ డి రమేష్ బాబు పాల్గొన్నారు.


పొట్టిశ్రీరాములు విగ్రహం ఆవిష్కరిస్తున్న దృశ్యం

పొట్టి శ్రీరాములు విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు నూతన విగ్రహాన్ని దాత కొలిశెట్టి మస్తానరావు శుక్రవారం ఆవిష్కరించారు. తన సొంత నిధులు రూ.లక్ష వెచ్చించి విగ్రహాన్ని నెలకొల్పారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హెచ్ఎం మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థుల సమక్షంలో ఆవిష్కరించారు. సర్పంచి మందా సూరిబాబు, దుద్దేల గాలెయ్య, నక్కా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


సిఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఆనందబాబు

సీఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని కోళ్లపాలెంకు చెందిన ఐదుగురు, వరికుటివారిపాలెం, ఒలేరు గ్రామానికి చెందిన ఇద్దరు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నారు. చికిత్స కోసమైన బిల్లులను సిఎం సహాయ నిధి నుండి అందజేసేందుకు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు సిఫార్సు చేశారు. ఆయన సిఫార్సుతో మంజూరైన రూ.3.26 లక్షల విలువైన చెక్కులు అందజేశారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

- త్వరితగతిన వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణం
- మంత్రి బాలవీరాంజనేయస్వామి
- ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధులు, సచివాలయాలు, వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. పి-4 కార్యక్రమం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ లతో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మంత్రి డాక్టర్ డిబివి స్వామి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల పోరాటం, త్యాగం, కషి ఫలితంగా మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ఇటీవల పహల్గాం ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి అంజలి ఘటిస్తూ, ఆపరేషన్ సింధూర్ ను విజయవంతం చేసిన సైనికులకు అభినందనలు తెలియజేశారు. పేదరికం లేని సమాజాన్ని నిర్మించడానికి, సమర్థవంతమైన పారదర్శకమైన పాలన సాగించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. పేదరిక నిర్మూలన కోసం పి-4 పథకం(ప్రభుత్వ, ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యం) ద్వారా ప్రజల మెరుగైన జీవన ప్రమాణాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో 74,911 బంగారు కుటుంబాలను గుర్తించి ఇప్పటి వరకు 7,073 మంది మార్గదర్శులు, 44,607 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నామన్నారు. రైతుల హక్కులను కాలరాసే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు పరచి ప్రభుత్వ రాజముద్రతో 72 వేల ఆరు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను త్వరలోనే పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. 8 గ్రామాలలో రీ సర్వే పూర్తిచేశామని, మరో 45 గ్రామాల్లో నెలాఖరుకి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించామన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ స్టేజ్-1 పనులను 2026 జూన్ నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూసేకరణ ద్వారా నిర్వాసితులైన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబాలకు పునరావాస, పునరుపాధి కల్పకు 2025-26 సంత్సరానిక 80 కట్లు మంజూరు చేశామన్నారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్ట్ 2022 ఆగస్టులో కొట్టుకుపోయిన స్పిల్ వే గేటు మరమ్మతులను పూర్తి చేస్తామన్నారు. వేడుకల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఏపి మాల వెల్ఫేర్ కార్పోరేషన్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ కుమార్, ఒంగోలు పట్టణాభివద్ది సంస్థ చైర్మన్ షేక్ రియాజ్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, మార్కాపురం సబ్‌కలెక్టర్ త్రివినాగ్, డిఆర్‌ఒ బి.చినఓబులేసు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు శాల్యూట్

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసి తమ విధుల పట్ల ఉత్తమ సేవలందించిన అధికారులకు, ఉద్యోగులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మొత్తం 465 మందికి ప్రశంసా పత్రాలను మంత్రి అందజేశారు.



స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు సన్మానిస్తున్న మంత్రి

స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు సన్మానం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయ స్వామి స్వాతంత్ర్య సమరయోధుల వారసులను సత్కరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు కీర్తిశేషులు ప్రకాశం పంతులు ముని మనమడు సంతోష్‌కుమార్, కీర్తిశేషులు గంగవరపు వందనం కుమారుడు భాస్కర్‌రావు, కీర్తిశేషులు కరవది వెంకటేశ్వర్లు కుమార్తె సుబ్బలక్ష్మి, అల్లుడు శేషగిరి రావు, కీర్తిశేషులు మాటుమడుగు సుబ్రహ్మణ్యం కుమార్తె దాసరి నాగ సులోచన, కీర్తిశేషులు పర్వతం వెంకటేశ్వర్లు కుమారుడు రాంప్రసాద్‌తో పాటు మాజీ సైనికులను సన్మానించారు.



ఒంగోలులో మంత్రి స్వామి ద్వారా ప్రశంసాపత్రం అందుకుంటున్న డిఆర్‌ఒ ఓబులేసు, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి రవి, డిఇఒ కిరణ్‌కుమార్, వ్యవసాయశాఖాధికారి శ్రీనివాసరావు, ఆయుష్ శాఖ జిల్లా అధికారి భీమ్‌నాథ్, డిఆర్‌డిఎ పీడీ నారాయణ, డుమా పీడీ జోసఫ్‌కుమార్, మైన్స్ డీడీ రాజశేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఇ కట్టా వెంకటేశ్వరరావు, జడ్పీ సిఇఒ చిరంజీవి,

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు


మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా అభివృద్ధి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

వైసిపి పాలనలో విధ్వంసం, దౌర్జన్యం, అరాచకంతో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మాణమే లక్ష్యంగా సిఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఇచ్చిన తీర్పును ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భవిష్యత్తుకు బాటలు వేస్తున్నట్లు తెలిపారు. ఇసుక దర్శిలోని తన క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విజన్ 2047 లక్ష్యంతో అద్భుత ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఎన్నికల హామీ మేరకు ఆడబిడ్డలకు 'స్త్రీ శక్తి' పేరుతో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.


యోగ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు యోగా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని చందలూరు జెడ్పి ఉన్నత పాఠశాల నుండి రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన 10 మంది విద్యార్థులకు శుక్రవారం యోగా దుస్తులు దాత కందిమల్ల నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో 9వ తరగతి విద్యార్థి మునోష రింగ్ డాన్స్‌తో అలరించారు. బెల్లంకొండ దశరథ రామయ్య కుమార్తె సుమతి మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం ప్రతి ఏటా రూ.10వేల విలువ చేసే క్రీడా వస్తువులు అందజేస్తానని చెప్పారు. పాఠశాలకు చెందిన 1990- 95 సంవత్సరం పూర్వ విద్యార్థులు బీరువ బహూకరించారు. క్రీడాకారులు పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం చందలూరు గిరిజ, పిడి ప్రతిమ పాల్గొన్నారు.


పొలాలు పరిశీలిస్తున్న రేపల్లె ఎఒ మహేష్

నీట మునిగిన పొలాలు పరిశీలన

ప్రజాశక్తి - రేపల్లె

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీట మునిగిన పొలాలను ఎఒ ఎ మహేష్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. వరి పంట ప్రస్తుతం 20 నుండి 40 రోజుల ఉందని అన్నారు. రైతులు యంటీయు 1224, 1262, 1061, బిపిటీ 5204 రకాలు సాగు చేశారని అన్నారు. ఈ రకాలు 5 నుండి 6 రోజుల పాటు వరద నీటిని తట్టుకోగలవని తెలిపారు. బిపిటి 5204, ఇతర రకాలు 3 నుండి 4రోజుల పాటు వరదలను తట్టుకోగలవని అన్నారు. వరదలకు ముందు ఎరువులు చల్లిన పొలాల్లో నష్టం ఎక్కువ పరిమాణంలో జరుగుతుందని అన్నారు. 4రోజులు మాత్రమే నీట మునిగిన పొలాల్లో నష్టం తక్కువగా ఉందని అన్నారు. వరద నీరు పొలాల్లోకి బయటకు వెళ్లిపోతుందని, ముంపుకు గురైన పొలాలు త్వరగా పునరుద్ధరించేందుకు 5 సెంట్ల నారు మడికి ఒక కిలో యూరియా వేయాలని తెలిపారు. ఒక కిలో పోటాష్ వేయాలన్నారు. నీరు ఇంకిపోయిన వెంటనే, 20 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్‌ను పైపాటుగా పొలంలో చల్లుకోవాలని అన్నారు. డ్రోన్‌లను ఉపయోగించడం ద్వారా తక్కువ సమయంలోనే వందల ఎకరాల్లో పిచికారి చేయవచ్చని తెలిపారు.



మహిళలకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ పతాకం ఆవిష్కరణ అనంతరం మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు రుణాలు మంజూరు చేస్తూ చెక్కులను శాసన సభ్యులు ఎంఎం కొండయ్య అందజేశారు. రుణాలు సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో చైర్మన్ మించాల సాంబశివ రావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, కమిషనర్ రషీద్ పాల్గొన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ చంద్రశేఖర్, తహశీల్దారు గోపికృష్ణ, ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పంగులూరులో జెండా ఎగరవేస్తున్న దృశ్యం

పంగులూరు : స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి గుడి పూడి నాగేంద్రమ్మ జాతీయ జెండా ఎగురవేశారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎన్ రంగారావు, రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ బత్తుల వీరనారాయణ ప్రసంగించారు. తహశీల్దారు పి సింగారావు, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి తేల్ల నాగమ్మ, పిహెచ్‌సి వద్ద డాక్టర్ శివ చెన్నయ్య, జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో హెచ్ఎం శ్రీనివాసరావు జాతీయ పతాకాలు ఎగురవేశారు. రోటరీ అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ జాతీయ పతాకాలు ఆవిష్కరించారు.


పర్చూరులో జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి కె ప్రశాంతి

పర్చూరు : స్థానిక కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి కె ప్రశాంతి, జూనియర్ జడ్జి పి శాంతి, డిప్యూటీ తహశీల్దారు సుధారాణి, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి మేక ఆనంద కుమారి, ఎంపిడిఒ వి ప్రద్యుమ్న కుమార్, ఎంఈఓలు శివ కోటేశ్వరరావు, వెంకటరామయ్య, ఎస్ఐ జివి చౌదరి, ట్రైనీ ఎస్ఐ పి గోపి, ఎఎస్ఐ పివి సాంబశివ రావు, సర్పంచ్ మల్ల అంజమ్మహెచ్ఎం పావని, డాక్టర్ డి చంద్రశేఖర్, సిడిపిఓ జి సుభద్ర, ఎస్ఎంసి చైర్మన్ సబిహా, స్థానిక క్లస్టర్ హెల్త్ సెంటర్లో సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య ఆయా అధికారుల కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు.

అద్దంకి : మండలంలోని చక్రాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ వంకాయలపాటి తిరుమలలక్ష్మీ పాఠశాల ఆవరణలో జాతీయ జెండా ఎగరవేశారు. హెచ్ఎం కెవి శ్రీనివాసరావు అధ్యక్షత సభ నిర్వహించారు. రోటేరియన్ మలాది శ్రీనివాసరావు గతేడాది 575 మార్కులు సాధించిన అద్దంకి భార్గవ్ మణికంఠకు రూ.3వేలు, వంకాయలపాటి యశస్వినికి రూ.2వేలు నగదు బహుమతి అందజేశారు. సర్పంచి గోగులముడి నగేష్, ఆర్ నరేంద్ర, రాజశేఖర్, జీవశాస్త్ర ఉపాధ్యాయ పూనూరి జ్యోతి నిర్మల పాల్గొన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి డి నాగ వెంకటలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం


జెండా వందనం చేస్తున్న మేదరమెట్ల ఎంపిపి ప్రసన్నకుమారి

ముండ్లమూరు : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపీపీ సుంకర సునీత, బ్రహ్మానందరెడ్డి జెండా ఆవిష్కరించారు. తహశీల్దారు ఎల్ లక్ష్మీనారాయణ, ఎస్ఐ కమలాకర్, పిహెచ్‌సి డాక్టర్ జాస్మిన్, సచివాలయం వద్ద సర్పంచ్ వద్దిపోగు ఆదిలక్ష్మి, జెడ్‌పి ఉన్నత పాఠశాల చైర్మన్, ఎపి మోడల్ కళాశాల్లో ఎస్ఎంసి చైర్మన్ వీరపనేని రాంబాబు, కెజిబివి చైర్మన్ జాతీయ జెండాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు ఆర్ శ్రీకాంత్, ఆర్ఐ పిఎస్ఆర్‌కె మూర్తి, డిప్యూటీ ఎంపిడిఒ ఆర్ జనార్ధన్, ప్రిన్సిపాల్ హనుమంతరావు, హెచ్ఎం పి మాధవిలత, కెజిబివి ఎస్ఓ ఆవుల సునీత, ఎఎస్ఐలు హనుమంతరావు, పవన్ పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచి టి కృష్ణమోహన్

కొల్లూరు : స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తహశీల్దారు బి వెంకటేశ్వర్లు, ఎంపిపి కమ్మెల నాంచారమ్మ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపిడిఒ కె నరసింహారావు, జడ్పిటిసి చొప్పర సుబ్బారావు పాల్గొన్నారు. పోలీసు స్టేషన్ ఆవరణలో ఎస్ఐ జానకి అమరవర్ధన్ జండా వందనం చేశారు. తోకలవారిపాలెంలో సర్పంచ్ టి కృష్ణమోహన్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి చీకటి మౌనిక, ఉపసర్పంచ్ జి శ్రీనివాసరావు, మాణిక్య రావు, తాతారావు, శ్యామల, హెచ్ఎం రాఘవేంద్రరావు, భాగ్యమ్మ, శారద, పద్మ పాల్గొన్నారు.

సంతమాగులూరు : ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపీపీ ఎనుబర్ల యలమంద, తహశీల్దారు కె రవిబాబు, ఎంఈఓలు వి కోటేశ్వరరావు, దినేష్ కుమార్, సిఐ కె వెంకటరావు, పుట్టావారిపాలెంలో ఎఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్ ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. కొమ్మాలపాడు, మక్కెనవారిపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎంలు మసనం శ్రీనివాసరావు, కాసిం సైదులు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. 10వ తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థినీ విద్యార్థులకు కాలేశా గారి చాంద్ బి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు బహుమతులు అందజేశారు.

మేదరమెట్ల : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపిపి సాదినేని ప్రసన్నకుమారి, ఎంపిడిఒ ఆర్ రాజ్యలక్ష్మి, మేదరమెట్ల, కోరిసిపాడు పోలీసు స్టేషన్‌ల వద్ద ఎస్ఐలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. మేదరమెట్లల్లో రాధా గీతం ఉన్నత పాఠశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు.


సంతమాగులూరులో జెండా వందనం చేస్తున్న అధికారులు


బాపట్లలో పతాకం విష్కరిస్తున్న యూనియన్ నాయకులు

రేపల్లె : ఆర్డిఒ ఎన్ రామలక్ష్మి, డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు, తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు, ఎంపిడిఒ డివి రమేష్ బాబు, ఎంఈఓ సురేష్, పట్టణ సీఐ మల్లికార్జునరావు, రూరల్ సీఐ సురేష్ బాబు వారి కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం, భాష్యం, శ్రీ చైతన్య, మోంట్ ఫోర్ట్, రామకృష్ణ పబ్లిక్ స్కూళ్లలో జెండా ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద సిడిపిఓ ఎం సుచిత్ర జాతీయ జెండాను ఆవిష్కరించారు.


జెండా ఆవిష్కరిస్తున్న వేటపాలెం ఎఒ ఎం సరిత

వేటపాలెం : మండలంలోని పందిళ్ళపల్లిలో ప్రిపేర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయం నందు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎఒ ఎం సరిత, ఏఈఓ ఎం జస్వంత్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎస్‌వి రమణారెడ్డి, ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కొత్తపేట, వేటపాలెం, దేశాయిపేట పంచాయతీ కార్యాలయాల వద్ద ఎంపిడిఒ ఎం రాజేష్ బాబు, యుడిసి శ్రీధర్, మస్తానరావు, టి వెంకటేశ్వరరావు, బాలిగ సురేంద్ర, జయప్రకాష్, తహశీల్దారు గోపికృష్ణ, సిడిపిఓ టి ఝాన్సీ, స్థానిక వైద్య అధికారి డాక్టర్ కె స్వాతికిరణం, అక్కయ్యపాలెం స్పెషల్ ఆఫీసర్ నక్కల నాగరాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సెక్రెటరీ కట్టా రాణి, చల్లారెడ్డిపాలెంలో డిప్యూటీ ఎంపిడిఒ అన్నం శ్రీనివాసరావు, సంపత్ కుమార్ పాల్గొన్నారు.

యద్దనపూడి : తహశీల్దారు కాకి రవికుమార్, ఎంపిడిఓ జావేద్, డాక్టర్ శ్రీహర్ష, విద్యుత్ ఎఇ సురేష్ బాబు, జెడ్‌పి హెచ్ఎస్ హెచ్ఎం దేవేంద్రరావు ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మోహన్ బాబు, రాణి, శరత్ బాబు, బాబురావు, విఆర్‌ఒలు సత్యనారాయణ, శేషుబాబు, వసంతరావు, పావని, వలేరు రవి, టిడిపి నాయకులు సీతయ్య, వజ్జా సుబ్బ రామయ్య, అనంతవరం హెచ్ఎం రాఘవరెడ్డి పాల్గొన్నారు.

బాపట్ల : కార్మిక శక్తి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా యూనియన్ అధ్యక్షులు జి పూర్ణ చంద్రరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు.

వేమూరు : వ్యవసాయం మార్కెట్ యార్డులో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి, భాను గంగాధర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్లు, సెక్రెటరీ, సిబ్బంది పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరిస్తున్న వేమూరు ఎంఎసి చైర్మన్ పూర్ణ కమారి

మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం: గొట్టిపాటి



జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - చీరాల

ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకొని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాలు ప్రారంభిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని ఎమ్మెల్యే కొండయ్యతో కలిసి ఆయన ప్రారంభించారు. మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో కొద్దిదూరం ప్రయాణించారు. జీరో ఫేర్ టికెట్ జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలు ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తోందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత వెయ్య కొత్త బస్సులు కొనుగోలు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్, అప్కో చైర్మన్ డాక్టర్ సజ్జా హేమలత, టిడిపి అధికార ప్రతినిధి ఎం మహేంద్రనాథ్, ఆర్డీఒ చంద్రశేఖర్ నాయుడు, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఎఎంసి చైర్మన్ కౌతవరపు జనార్ధన్, ఆర్టిసి ఆర్ఎం సామ్రాజ్యం, డిఎం జె శ్యామల పాల్గొన్నారు.

వేమూరు : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం శాసన సభ్యులు నక్క ఆనందబాబు ప్రారంభించారు. వేమూరు నుంచి వెల్లటూరు వరకు మహిళా ప్రయాణికుల తో కలిసి ఆర్టీసీ బస్సులో ఆయన ప్రయాణించారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణిం చే అవకాశం కల్పించినట్లు తెలిపారు. వేమూరు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి పాల్గొన్నారు.

రేపల్లె : మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు. మహిళలు ఆధార్ కార్డు, స్మార్ట్ కార్డు వంటి గుర్తింపు పత్రాలతో ప్రయాణం చేయవచ్చన్నారు. ఆర్డీఒ రామలక్ష్మి, తహశీల్దారు శ్రీనివాసరావు, కృష్ణ పశ్చిమ డెల్టా చైర్మన్ పంతాని మురళీధరరావు, డిఎం ఎస్ సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

పర్చూరు : సూపర్ సిక్స్ ఎన్నికల హామీల్లో భాగంగా స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని స్థానిక ఆర్టీసీ బస్టాండులో కూటమి నాయకులు శుక్రవారం ప్రారంభిం చారు. మార్టూరు వెళ్లే బస్సును ప్రత్యేకంగా అలంకరిం చారు. మహిళ నాయకులు రిబ్బన్ కత్తిరించి ఉచిత బస్సును ప్రారంభించారు. టిడిపి మండల అధ్యక్షులు షంశుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, ఆవుల సతీష్, కొల్లా శ్రీరాం ప్రసాద్ పాల్గొన్నారు.

బాపట్ల : ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం జిల్లా కేంద్రమైన బాపట్లలో శుక్రవారం ప్రారంభించారు. జీరో టిక్కెట్టుపై ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు.

కొల్లూరు : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని శాసన సభ్యులు నక్కా ఆనందబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు వివరించారు. టిడిపి అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ పాల్గొన్నారు.



వేమూరులో మహిళలతో మాట్లాడుతున్న ఆనందబాబు



ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్న శివప్రసాద్



పొద వీరయ్యను అభినందిస్తున్న ఎంఎల్ఎ ఏలూరి

వీరయ్యకు ఎమ్మెల్యే ఏలూరి అభినందన

ప్రజాశక్తి - ఇంకొల్లు

అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా కొమ్మమూరు కాలువ అభివృద్ధి, వరద కాలువల ఆధునికరణ, మరమ్మత్తులకు విశేష కృషిచేసిన కృష్ణ వెస్ట్రన్ డెల్టా డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పొద వీరయ్యను శాసన సభ్యులు ఏలూరి సాంబశివ రావు అభినందించారు. ఎమ్మెల్యే కృషితో రూ.1.50కోట్లతో కోమ్మమూరు కాలువ, ముప్పాళ్ళ నుంచి గోనసపూడి డ్రైన్, ఉప్పుగుండూరు, మట్టిగుంట వాగు, ఆర్బి ఛానల్, ఈదు మూడీ వాగు ఆధునికరణ పనులు చేపట్టారు. గొనసపూడి యువ పారిశ్రామికవేత్త విక్రం నారాయణరావు, చింతగుం పల పిఎసిఎస్ అధ్యక్షులు బత్తుల శీను పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నా రు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ వైద్యం పొందిన పలువురు పేదలకు సిఎం సహాయనిధికి ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు మంజూరైన నగదు చెక్కులను ఆయన శుక్రవారం అందజేశారు. 44 మందికి రూ.27.53లక్షల విలువైన చెక్కులు అందజేశారు.



ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన లారీ దృశ్యం

ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని తిమ్మరాజుపాలెం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న పిడుగురాళ్ల, వాడరేవు జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సును లారీ ఢీకొన్న సంఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పొగాకు బెళ్ళతో పర్చూరు నుండి చిలకలూరిపేట వైపు వెళ్తున్న లారీ చిలకలూరిపేట నుంచి పర్చూరు మీదుగా చీరాల వెళుతున్న ఆర్టీసీ బస్సును శుక్రవారం ఢీ కొట్టింది. ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. లారీ క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను ఎస్ఐ జివి చౌదరి, పోలీస్ సిబ్బంది అతి కష్టం మీద బయటకు తీశారు. రెండు కాళ్లకు తీవ్రంగా గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడంతో చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కారు బోల్తా - ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

వినుకొండకు చెందిన టి వెంకట వీరాంజనేయులు నరసరావుపేట నుండి వినుకొండ వైపు కారు డ్రైవింగ్ చేస్తూ వెలుతున్నాడు. సంతమాగులూరు సమీపంలోని కర్మశాల వద్ద కారు ఒక్కసారిగ బోల్తా పడింది. దీంతో కారులో ఉన్న వీరాంజనేయులుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండలంలోని సింగనపాలెంకు చెందిన గోనుగుంట్ల శివ (31) తన భార్య కాపురానికి రాలేదని మనస్తాపం చెంది ఉరేసుకొని శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు శివకు రెండేళ్ల క్రితం గుంటూరు పట్టణానికి చెందిన హేమ వాణితో వివాహం జరిగింది. తమ భార్య గుంటూరు వెళ్లి రెండు నెలల నుండి కాపురానికి రాకపోవడంతో మృతి చెందాడు. దీంతో ఎస్ఐ కె కమలాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దశాబ్ధాలు దాటినా.. మారని బతుకులు

- స్వాతంత్ర్య దినోత్సవం రోజు దర్శనమిచ్చిన భిన్న దృశ్యాలు
- నేటికీ బడిగడప తొక్కని బాల్యం



ఎంఇఒ కార్యాలయ సమీపంలో ఉంటున్న వీధిబాలలు


ప్రజాశక్తి - పంగులూరు

దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు ఏనిమిది దశాబ్దాల్లో సాధించిన ప్రగతిని వల్లెవేస్తున్నారు. కానీ ఇన్నేళ్లలో సాధించిన ప్రగతి వ్యత్యాసాన్ని ఈ రెండు చిత్రాలు చూస్తే అర్థం చేసుకోవచ్చు. బడియబటి బాల్యం బడికి రావాలని ప్రభుత్వం చేపట్టే ఏ కార్యక్రమం వీరి దరి చేరదు. ఈ చిత్రం ఎక్కడిదో కాదు పంగులూరు విద్యా శాఖ అధికారి కార్యాలయానికి కూతవేటు దూరంలోనే కనిపిస్తుంది. బడి ఈడున్న ఆ చిన్నారులు పొట్ట చేత పట్టుకొని బ్రతుకు తెరువు కోసం ప్లాస్టిక్ డబ్బాలు, వేస్ట్ పేపర్స్ సేకరిస్తూ వీధులు వెంట తిరగటం 'ప్రజాశక్తి'కి కనిపించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల విద్యా వనరుల కేంద్రం మధ్యలో సుమారు 30ఏళ్లకుపైగా నివాసం ఉంటున్నారు. వీరి నివాసాల చుట్టు అన్ని ప్రభుత్వ కార్యాలయాలే. అక్కడ 12 కుటుంబాలు ఉంటున్నారు. ఈ కుటుంబాల్లో బడి ఈడు పిల్లలు 18 మంది ఉన్నారు. వీరికి అక్షర జ్ఞానం లేదు. వీరికి ప్రభుత్వ పథకాలు ఒకటి కూడా అందిన దాఖలాలు లేవు. స్వాతంత్ర్య దినోత్సవం అంటే అధికారులకు ప్రశంసా పత్రాలు, పిల్లలకు చాక్లెట్లు కాదు ఇలాంటి పేదల జీవితాల్లో ఏ వెలుగులు తెచ్చారో సమీక్షించుకుంటే అప్పుడు ఆ ప్రశంసా పత్రాలకు, ప్రభుత్వ పథకాలకు అర్థం ఉంటుంది. ఈ ఏడైనా ఎంఇఒ కార్యాలయం పక్కనే ఉన్న వీరి జీవితాల్లో మార్పుకు ఏ కృషి చేస్తారో చూడాలి.




ఎంపిడిఒ కార్యాలయం వద్ద స్వాతంత్ర వేడుకల్లో విద్యార్థులు

అధికారుల ఉత్తమ సేవలకు అవార్డులు



ప్రశంసా పత్రాలు అందుకుంటున్న ఆర్డీఒ రామలక్ష్మి, బాపట్ల తహశీల్దారు సలీమా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి, ముప్పవరం వెలుగు సిసి సురేష్



బల్లికురవ ఎస్ఐ నాగరాజు, కొల్లూరు గ్రంథపాలకురాలు గుండతోటి కనకదుర్గ, విఆర్ఓ శివరామకృష్ణ, రేపల్లె హెడ్ కానిస్టేబుల్ కె వాలేశ్వరరావు , భట్టిప్రోలు హెూమియో కాంపౌండర్ వి జితేంద్ర, బాపట్ల ఫ్రెండ్స్ యూత్ బండ్రెడ్డి గోపి



సైన్స్ ల్యాబ్ ప్రారంభిస్తున్న డాక్టర్ కాకి వరప్రసాద్

గంగవరంలో సైన్స్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని గంగవరంకు చెందిన వల్లేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాల అభివృద్ధి చేసే క్రమంలో తాటిపర్తివారి పాలెం ఎడ్యుకెటర్స్ గ్రూపు సభ్యులు తమవంతుగా రూ.1.75లక్షల వ్యయంతో అత్యంత సౌకర్యవంతమైన అధునాతన పరికరాలతో సైన్స్ ల్యాబ్ నిర్మించారు. వారికి తోడుగా 1995-96 పూర్వ విద్యార్థులు రూ.60వేలతో ఆ ల్యాబ్‌కు అవసరమైన అన్ని పరికరాలు సమకూర్చారు. పూర్వ విద్యార్థి ఎన్ఆర్ఐ హాస్పిటల్ నెఫ్రాలజీ విభాగ హెడ్ డాక్టర్ కాకి వరప్రసాద్ చేతుల మీదుగా సైన్స్ ల్యాబ్ శుక్రవారం ప్రారంభించారు. తాను ఆ పాఠశాల్లో చదువుకుని రాష్ట్ర ప్రథమ ర్యాంకర్‌గా, గోల్డ్ మెడలిస్టుగా ఎదిగిన తీరు చెప్పి విద్యార్థులను ఉత్తేజ పర్చారు. కార్యక్రమంలో ఎడ్యుకెటర్స్ గ్రూపు సభ్యులు, 1996-95 పూర్వ విద్యార్థులు ఇంటూరి సుందరరావు, చక్కా సంతోష్ కుమార్, పంది సమార్పణ్‌రావు, కట్టా సురేష్, గూడూరి బాబు, తాటిపర్తి రాజా, పాఠశాల చైర్మన్ వలేటి కృష్ణయ్య, హెచ్ఎం సమతా, బోడెంపూడి సుబ్బారావు పాల్గొన్నారు.



కార్మికులకు చీరలు బహుకరిస్తున్న సర్పంచి రవికిరణ్మయి

మహిళా కార్మికులకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పంచాయతీ మహిళా పారిశుధ్య కార్మికులకు సర్పంచ్ డివి కిరణ్మయి, చెన్నయ్య చీరలు పంపిణీ చేశారు. కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగరవేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, గింధీ చిత్రపటాలకు నివాళి అర్పించారు. ఉప సర్పంచ్ బూర్ల రాంప్రసాద్, ఎంపిపి డివి లలిత కుమారి, ఎంపిడిఒ ఎస్ వెంకటరమణ, ఎంఈఓ నీలం దేవరాజ్, తహశీల్దారు మేక శ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దారు శాంత లక్ష్మి, ఎస్ఐ ఎం శివయ్య, భట్టిప్రోలు పిఎసిఎస్ చైర్మన్ పర్చూరు రమేష్ తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు.

రాజ్యాంగంపై అందరికీ అవగాహన అవసరం

సదస్సులో వక్తలు


మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

భారత రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ, సమానత్వం, సాధికారతను కాపాడుకోవాలంటే ప్రతి పౌరుడూ రాజ్యాంగంపై కనీస అవగాహన కలిగి ఉండాలని పలువురు వక్తలు సూచించారు. శుక్రవారం ఆచార్య రంగ భవన్లో ప్రకాశం జిల్లా అభివద్ధి వేదిక, ఓపిడిఆర్, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ వేదిక సంయుక్త ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగం- కనీస అవగాహన' అనే అంశంపై సదస్సు జరిగింది. ప్రకాశం జిల్లా అభివద్ధి వేదిక అధ్యక్షులు, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ సమాచార హక్కుల కమిషన్ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధరాచార్యులు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన పాలకులు తమ ఇష్టానుసారం రాజ్యాంగ సవరణలు చేస్తున్నారని విమర్శించారు. 65 లక్షల ఓట్లను తొలగించే పరిస్థితి రావడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, సుప్రీంకోర్టే జోక్యం చేసుకోవాల్సి వచ్చిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. మాజీ మంత్రి, సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాట్లాడుతూ దేశ సంపదలో 48 శాతం కేవలం 21 మంది కార్పొరేట్ శక్తుల చేతుల్లో ఉందని, విద్యుత్తు, రైల్వే, బొగ్గు, నౌకాశ్రయాలు వంటి జాతీయ సంపదను బహిరంగంగా కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. రాజ్యాంగంపై అవగాహన పెంపు ద్వారానే ప్రజలు తమ హక్కులు, కర్తవ్యాలు గుర్తించి ప్రతిస్పందించగలరన్నారు. సదస్సు అధ్యక్షులు చుండూరి రంగారావు మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయించుకోవడం ప్రజల బాధ్యత అని, అవసరమైతే కోర్టు తలుపులు తట్టేందుకు ప్రజలు చైతన్యం సాధించాలన్నారు. భారత రాజ్యాంగం – కనీస అవగాహన అంశం పై జూలై 20 నుంచి నిర్వహించిన వక్తృత్వ పోటీలలో విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు. పోటీలకు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు, రాజ్యాంగ పరిరక్షణ వేదిక సభ్యులు గడ్డం మురహరి రావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

'పుస్తక ప్రదర్శన' ఏర్పాటు ప్రశంసనీయం

- రాష్ట్ర మంత్రి స్వామి
- ఘనంగా ఒంగోలు 3వ బుక్ ఫెస్టివల్ ప్రారంభం


పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

పుస్తకాల ద్వారా ప్రకాశం జిల్లా ప్రజలకు సాహిత్యం సంస్కృతి విజ్ఞానం అందించాలన్న సంకల్పం ప్రశంసనీయమని సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరంజనేయ స్వామి పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక పివిఆర్ మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన ఒంగోలు 3వ పుస్తక మహోత్సవ ఎగ్జిబిషన్ ను పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ చరిత్రను తెలుసుకోవాలంటే పుస్తకాల అధ్యయనం తప్ప మరో మార్గం లేదన్నారు. పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ జాతీయ ఉద్యమానికి దోహదపడిన సాహిత్యం అందించిన ప్రచురణ కర్తలు విశాలాంధ్ర, ప్రజాశక్తి సాహితీ సంస్థలని ఆయన కొనియాడారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ, నగర కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు, ప్రజానాట్యమండలి నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు,ఎపియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు ఐవిసుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమానికి ప్రజాశక్తి బుక్ హౌస్ జనరల్ మేనేజర్ కె లక్ష్మయ్య, విశాలాంధ్ర బుక్ హౌస్ జనరల్ మేనేజర్ మనోహర్ నాయుడు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త మండవ మురళి కష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ పలువురు పబ్లిషర్స్ పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలు అందజేత

బాపట్ల జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించిన అధికారులకు ప్రశంసాపత్రాలను రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ వెంకటమురళి, ఎస్పీ తుషార్‌డూడీ శుక్రవారం అందజేశారు. ప్రశంసాపత్రాలు అందుకుంటున్న బాపట్ల ఆర్డీవో గ్లోరియా, జిల్లా పంచాయతీ అధికారి కెఎల్.ప్రభాకరరావు, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీనివాసరావు, డ్వామా పీడీ ఎవి.విజయలక్ష్మి, ఐసిడిఎస్ పీడీ రాధామాధవి, జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్యాంసన్, డిఎంహెచ్ఒ డాక్టర్ ఎస్.విజయమ్మ, విద్యుత్ ఎస్ఇ ఆంజనేయులు, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్‌డిబోరా, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ అనంతరాజు..

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ


జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఒంగోలు గాంధీనగర్‌లోని భగత్‌సింగ్ విజ్ఞాన కేంద్రంలో డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమానికి కన్వీనర్ ఎస్.కె. పీరు అధ్యక్షత వహించగా, వైద్యులు శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.వి.రావు, డివైఎఫ్ఐ నాయకులు టీ. దాసు, ఎస్.కె. జబ్బరు, ఎస్.కె. జానుబాష, సురేష్, జి. గురవయ్య, టీ. సురేష్, కేవీపీఎస్ నాయకులు రావూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం..

మంత్రి స్వామి


స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రజలకిచ్చిన హామీలు అమలులో తమ ప్రభుత్వం ఎప్పుడూ ముందుండే మంచి ప్రభుత్వం అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా శుక్రవారం సాయంత్రం ఒంగోలు బస్టాండ్ లో స్త్రీశక్తి (ఉచిత బస్ ప్రయాణం) పథకాన్ని ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు, బిఎన్.విజయ్‌కుమార్, మారటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో పీడీసీసీ చైర్మన్ కామేపల్లి సీతా రామయ్య, మేయర్ గంగాడ సుజాత ఒడా చైర్మన్ షేక్ రియాజ్, దర్శి టీడీపీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ జి సత్యనారాయణ, డిపో మేనేజర్ జి శ్రీనివాసరావు, పిఒ శ్రీనివాస్‌రావు, బి ఫణికుమార్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకల్లో ఎంపీ, ఎమ్మెల్యే


స్వాతంత్ర్య వేడుకల్లో దామచర్ల, మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరంలో పలు చోట్ల నిర్వహించిన వేడుకల్లో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పలు చోట్ల పాల్గొన్నారు. జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

వైసీపీ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు


స్వాతంత్ర్య వేడుకల్లో బూచేపల్లి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఒంగోలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నాడు జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమం లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, ఒంగోలు నియోజకవర్గ ఇంచార్జి చుండూరు రవిబాబు, మాజీ ఎమ్మెల్యే కె. ఆదెన్న, నగర అధ్యక్షులు కటారి శంకర్, బొట్ల రామారావు, కాకుమాను రాజశేఖర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.